


సీరియల్ కథ

# వసంతం వచ్చింది!!

★

(గతసంచిక తరువాయి)

* రచన : "శ్రీ కేశ్" *

'ఏవా మయ్య ఉన్నాడా.'

'లేదు, సరేబావా నీవు ఎపుడొచ్చావు, ఎక్కడ ఉద్యోగం' అంటు ప్రశ్నించింది రాగిని ఎటో చూస్తూ-

'మొన్ననే వచ్చానులే. కాని, ఒకవిషయం........ నేను విన్నాను. నిజమేనా కుమార్. నీవు....'

'అవును బావా!'

'అయితే కుమార్ ఎటో వెళ్ళాడట కదా! అతని విషయ మేమైనా తెలిసిందా?'

ఎందుకు నీవు అంత బేలగా-బాధ పడుతున్నావు. చిన్ననాటి కళ నీమొఖంనుండి ఎటువెళ్ళింది. ఆ చిలిపితనం ఏమైంది. అసలు ఏమి జరిగింది చెప్పు రాగిని' అంటు ఆప్యాయతతో పలుకుతూ తన స్టూల్‌ను కొంత ముందుకు జరుపుకున్నాడు వసంత్.

'ఏమని చెప్పను బావా! నా జీవితమే ఒక నాటకం. అది ఒక అంధకారబంధురమై పోయింది. చెపుతాను బావా! నాబాధ నీకుగాక ఇంకెవరికి చెపుతాను, బావా నేను చిన్ననాటినుండి ఎన్నో ఆశలు నీపైన అల్లుకున్నాను, పైకి చెప్పలేకున్నా నిన్ను ప్రేమించాను. నిన్ను పెళ్ళి చేసుకుంటానని నాన్నతో ఆఖరుగా అడిగాను. అడిగితే రాగిని నీవు నా మాట కాదని వానితో పెళ్ళి గిళ్ళి అంటే అటు వాన్ని, నిన్ను చంపి తరువాత నే చస్తాను, ఏమనుకున్నావో అని వెళ్ళిపోయాడు. నాన్న అన్నంతపని చేస్తాడని భయపడ్డాను. నీవు బొంబాయి వెళ్ళేసమయంలో నేనెంత దుఃఖాన్ని అనుభవించానో ఆ భగవంతునికే తెలియాలి. లోలోన కుమిలి పోయాను, హఠాత్తుగా కుమార్‌తో పరిచయం జరిగింది. అతని మంచిగుణం నన్ను ఆకట్టుకొంది. అతని చిలిపిమాటలకు పరవశించాను. నా ప్రతిరూపాన్ని మెలిమెల్లిగా తుడిచివేసాడు, అందులో కుమారును ప్రతిష్ఠించాను. అతనికి నాసర్వస్వం అర్పించాను. అంతలో అతనికి ఢిల్లీనుండి కాల్ వచ్చింది. వెళ్ళలేక వెళ్ళలేక వెళ్ళాడు....ఇంతవరకు రాలేదు.

'బావా, నాకు కుమార్ అన్యాయం చేయలేదు. అతడు రాకపోవడానికి ఏదో బలమైన కారణం ఉంటుంది. కాని, బావా! నాన్న నాకొరకు పెళ్ళిసంబంధం చూస్తున్నాడు. అయితే నిన్నన్న పెళ్ళి చేసుకోమన్నాడు. లేకుంటే వేరే వారితో పెళ్ళి ఈనెలలో జరిపిస్తాడట....ఒకవేళ పెళ్ళి జరిగితే .... ఆ తరువాత కుమార్ వస్తే .... ఊహించలేకుండా వున్నాను. బావా, ప్లీజ్ ఈ పెళ్ళి నీవే ఆపగలవు' అంటూ వెక్కి-వెక్కి ఏడ్చింది రాగిని.

'పిచ్చిపిల్ల ...ఏమిటి ఏడుపు. జీవితంలో ఎన్నో కష్ట సుఖాలు వస్తుంటాయి. జీవితమనే నావ పైకి లేస్తూ, పడుతు గమ్యాన్ని చేరుకుంటుంది. లేకుంటే మధ్యలో మునుగుతుంది. అందరి జీవితంలో ఏదో ఒక బాధ అనేది ఉంటుంది, అయితే ఆబాధను తలుచుకుంటూ కుమల కూడదు. పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలి. అలా అయితేనే జీవితానికి ఒక అర్థం ఉంటుంది!

'ఎలా బావా ప్రమాదం ముంచుకొస్తుంటే....ఏమి చేయాలి....బావా! నీవు నన్ను ప్రేమిస్తున్నానని, ఇంకా ఒక రెండు నెలలు అంటే మా పరీక్షలు అయినతరువాత, పెళ్ళి చేసుకుంటానని నాన్నతో చెప్ప, ఈపెళ్ళిని ఆపు చేయి, మధ్యలో కుమార్ తప్పకుండా వస్తాడు. ఒకవేళ నీవు ఒప్పుకోకుంటే ఇక నాకు మరణమే శరణ్యం. చెప్పు బావా, ఏమి అనుకుంటున్నావో' అంటూ బేలగ చూసింది రాగిని.

'వాళ్ళ నాన్న వద్దన్నా, నాపై ప్రేమను, నింపుకున్న రాగినేనా ఈమె. నాకొరకు పాటుపడ్డ ఈమెకోరిక నెరవేర్చలేదే. ఎం. ఏ., ఆఖరు సంవత్సరంలో ఆర్థికంగా సహాయం చేసి నన్ను వృద్ధిలోకి రమ్మని ఆశించే ఈమె మాటను ఎలా కాదనాలి' అని లోలోన అనుకొని అమాయకమైన ఆమె ముఖాన్ని చూస్తూ ఆలోచించి చివరకు ...

'సరే, రాగిని అలాగే చెప్తాను. కాని, నీవు తొందరపడి ఏ అఘాయిత్యాన్ని చేయవద్దు. నేను రేపువచ్చి మామయ్యతో చెపుతాను అంటూ వెళ్లాడు.

* * *

'నరసింహం, రాగిని విషయంలో ఏమిచేయాలో తోచడం లేదురా. ఆటు పల్లవి, ఇటు రాగిని. రాగిని చెప్పిన విధంగ చేయాలని ఉంది కాని నామనసు ఎందుకో కీడును శంకిస్తుంది.'

'వసంత్ నీచర్య బాగానే ఉంది. కాని దానిలో అనేక అనుమానాలువచ్చి ఏవిధంగా ఫలితాలు వస్తాయో తెలియదు. ఐనా అతి తొందరగా తొందరపడి మాట ఇచ్చావేమో' అంటూ తన అభిప్రాయాన్ని తెలిపాడు నరసింహం. ఏదో చెప్పాలని ఉంది. కాని ఆగిపోయాడు.

'నరసింహం అదుగో చూడు. ఆచెరువుగట్టుపై ఏదో ఆకారం కనబడుతుంది. చెరువులో చాల నీళ్లున్నాయి. ఆ




ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజీ డీప్ వెల్

- జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువగా అతిప్రెశర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుండి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును ½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

వివరములకు

Grams : "NAIDUBROS" Phone Office : 24997 Works : 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalaym Road, (P.B. No. 1053) COIMBATORE-641 002

SALES BRANCHES :–

112, Zeera, Secunderabad - 3.

13/85, Jayachamarajendra Road, Bangalore - 2.

10, Municipal Market Building, Kokkalai, Trichur - 1.

ఆకారం ఆడదానిలా కనిపిస్తూంది. అయినా ఈవేళ ఇక్కడికి ఎందుకు వస్తుంది. ఆ ఒడుపు, ఎత్తు రాగిని' అంటూ పరుగున వెళ్ళి అమెను ఆపి చెంపపైన 'పెథేల్'మని దెబ్బ కొట్టాడు.

రాగిని ఏడుస్తుంది. తల క్రిందికి వేసుకొని కళ్ళనీళ్లు తుడుచుకుంది.

'ఏమిటి రాగిని నాకు మాట ఇచ్చావు. ఇంతలోనే. ఆ మాటను నిలబెట్టుకోలేక పోయావు.'

'బావా, నీవు ఈనాడు వస్తానన్నావు. కాని రాలేదు. ఇక నేను నీవు రావేమో అనుకొన్నాను. నాన్న సంబంధం నిర్ణయిస్తాను. నేను రేపు వెళుతున్నాను అని అన్నాడు. ఇక వేరేదారిలేక ఈపని చేయుటకు పూనుకున్నాను' అంటూ భోరున ఏడ్చింది.

'తొందరపడ్డావు పల్లవి. నేను రేపు వస్తామనుకున్నాను. కాని, నన్ను తప్పుగా అర్థం చేసుకున్నావు. అయినా ఇపుడు ఏమి కాలేదులే. పద, నాన్నకు చెబుతాను' అంటూ ఆమెను లేపి, 'ఒరేయ్ నరసింహం ఈవిషయం ఎవరికి చెప్పద్దు. నేను మామయ్యవద్దకు వెల్తున్నాను' అని రాగినితో వసంత్ కదిలాడు.

ఏదో చెపుదామని నరసింహంకు నోటిదాక వచ్చింది. కాని, చెప్పలేకనిట్టూర్చి కదలాడు.

* * *

'సరే వసంత్, నీవు, రాగిన్ని పెళ్ళి చేసుకుంటావని అన్నావు. అదే పదివేలు. నీమాటప్రకారమే ఇంక రెండు నెల్లకి పెళ్ళి చేస్తాం. కాని నీవు హైద్రాబాద్‌కు వెల్తున్నావు కదా! అమ్మాయికూడ వస్తుంది. అక్కడే చదివి పరీక్ష ఫీజు కడుతుంది. నేను రెండు రోజులుండి మళ్ళీ వస్తాను. రేపే ప్రయాణం మటవొద్దు. నిజంగా నాకెంతో ఆనందంగా ఉంది. అసలు నీవు ఇంత గొప్పవాడవు అవుతావని నేను ఎపుడో నా డైరీలో వ్రాసుకున్నాను. నీ కొరకు అమ్మ ఎదురుచూస్తుంది. వెళ్ళు. రేపు సాయంత్రం బండికి బయలదేరుదాం ఈ పాయింటు గుర్తుంచుకో. అవసరమైతే, నీదగ్గరుండే డైరీలో వ్రాసుకో - మర్చిపోకు''

'అలాగే మామయ్య వెల్తాం. నేనుకూడ డ్యూటీలో చేరాలి. ఒక వస్తాను. రాగినీ ధైర్యంగా ఉండు' అంటూ వెళ్లాడు వసంత్ పరిపరివిధాల ఆలోచిస్తూ.

* * *

'నరసింహం రేపే ప్రయాణంరా' భారమైన హృదయంతో అన్నాడు వసంత్.

'ఒరేయ్, బాధపడకు, బహుశ నీవు నేను రానంటే కాని... కాని మా డైరీలో ఉండవోయ్. పాయింటు అచ్చితంగా ఉండాలి. రేపే ప్రయాణం మరి. మీకు తెలుసుకదా! ఈ జగన్నాధం పాయింటుతో నడుస్తాడని, మరియు ఏ విషయమైనా డైరీలో వ్రాస్తాడని, కోపంవస్తే ఆ కాగితాన్ని డైరీలోనుండి అనగా జీవితంలోనుండి తొలగిస్తాడని; కావున నే చెప్పినట్లు వినవలసిందే. రేపే ప్రయాణం. ఇక ప్రసంగం ఏమి లేదు' అని మీ మామయ్య అనగానే భయపడి ఉంటావుకదూ? అంటూ కొంతసేపు జగన్నాధంలా అనుసరిస్తూ అన్నాడు నరసింహం,

అతనిమాటలకు నవ్వుతూ—చాల్లే. నీతెలివి. సంతోషించాము. కాని, అటువంటి బెదిరింపులూ, దబాయింపులు లేవు' అన్నాడు.

'అరే విచిత్రంగా ఉందే....బహుశ ఎక్కువ బెదిరిస్తే పిట్ట పట్టుతప్పి ఎగిరిపోతుందని ప్లాన్ కాబోలు.'

'ఒరేయ్ వివరీత అర్థాలు తీయకు. పల్లవికి ఇంక ఉత్తరాలే వ్రాయలేదు. ఒకవేళ పల్లవినుండి ఉత్తరాలువస్తే నీవద్దనే ఉంచుకో. నేను ఉత్తరం వ్రాయంగానే నీవు వచ్చేయ్.'

'సరేకాని, మరి నీ పెళ్ళెపుడురా' అంటూ ప్రశ్నించాడు నరసింహం.

TRADE MARK
MEXICO
KNITTING MILLS

ఎల్లప్పుడూ - మాచే తయారు చేయబడిన

♦ పావ్‌లిన్ ♦ విజయ్ ♦ సిల్వర్

♦ అనిన్ ♦ బాబి ♦ రోలెక్స్

బనియన్లనే వాడండి. అవి బనియన్లకెల్లా అత్యుత్తమమైనది.

Phone: 22016

MEXICO KNITTING MILLS
43-A, Cauvery St—TIRUPUR - 638602

R.K.S. KNITTINGS TIRUPUR

Regd. No. 342215

మా ప్రత్యేక తయారింపులు ::

♦ 100% ఫైన్ ♦ పాయల్ ఫైన్
♦ జిప్పీ ఫైన్ ♦ మైసన్ ఫైన్
♦ రాకెట్ ఇంటర్‌లాక్

Phone: 22016

R. K. S. Knittings

43, Cauvery St, TIRUPUR - 638 602.

'పీ పెళ్ళి అయినతర్వాతనే గదరా నా పెళ్ళి....అది సరే కాని పీపెళ్ళి....'

'నాపెళ్ళా, ఒరేయ్ వసంతం నేను వీరేశలింగం శిష్యుడనురా. అతని ఉద్దేశ్యాలప్రకారం ఉన్నస్త్రీని చూడు.'

'సంఘసంస్కర్త వయిపోయావు. సరే చూస్తాను కాని, నాకు పల్లవి గురించి బాధగా ఉంది.

'వసంత్, నే చెప్పానుకదరా సైము అనుకూలిస్తే కథ సుఖాంతమౌతుంది. ఒకవేళ ఎదిరిస్తే... అంతే, కాని నీవు అనవసరంగా విరాళచెందకు. దీపం ఆరాలి అంటే గాలన్నా రావాలి. లేక మనిషన్నా ఆర్పాలి; అలాగే కష్టం వచ్చిందంటే దేవుడు అయినా చేయాలి లేక ఈ మనిషి కల్గించాలి. తొంబై పాళ్ళు దేవుడు అలా చేయడు. కాని ఈ మానవులే దానవులై ప్రవర్తించి తోటిమానవునికి తీరని అపకారాలు చేస్తారు. నీవుమాత్రం కలతచెందకు. నీ వనుకున్న లక్ష్యంపైననే నీదృష్టి ఉంచు. హద్దులుమీరి పోవద్దు. నీకిక అంతిమవిజయం తప్పకుండ ఉంటుంది బ్రదర్. ఒకవేళ రాగినికి అదే కుమార్ కనబడకుంటే. నన్ను.... అబ్బే వద్దు. తర్వాత చెపుతాలే .. పద అమ్మ ఎదురు చూస్తూంటుంది. ఇవ్వాళ ఒక్కనాడన్న అమ్మతో తృప్తిగా మాట్లాడుతాను. మళ్ళీ నీవు ఎపుడొస్తావో ఏమో! పరిస్థితులన్నీ వక్రమంగా ఉన్నతరువాత అమ్మను తీసుకెళ్తువు' అంటూ దారి తీశాడు నరసింహం రాగిని గురించి ఏదో ఆలోచిస్తూ.

ఎంత సహృదయుడు నరసింహం. అన్నా, తమ్ములు లేవందుకు ఈ నరసింహం- శ్రావణ్ ఉన్నారు. ఆ భావాన్నే మరిపిస్తారు. వీరి అభిమానం, అనురాగం ఇలాగే ఎపుడు ఉంచు స్వామీ! అని మనలోని దేవునికి మ్రొక్కుతూ నరసింహంను అనుసరించాడు వసంత్.

'వసంత్ నీకు, రాగినిమధ్య ఈమధ్య ఏమిమాటలు లేవేంటి, ఏమయిన కీచులాడుకుంటున్నారా' అన్నాడు జగన్నాథం అనుమానంగా.

'అబ్బే, అలాంటివి ఏమిలేదు. క్రొత్తప్రదేశం, క్రొత్త ఉద్యోగములో చేరబోతున్నాను. అందుకొంచెం....' అని అన్నాడు వసంత్.

'లేదు, మీమధ్య ఎదో దాగివుంది అనుకుంటున్నాను.

'అలాంటివి ఏమిలేదని చెప్పానుకదండి' ఆందోళనతో అన్నాడు వసంత్.

'అయితే ఇన్నాళ్ళకి అందరం సినిమాకు వెళుతున్నాం, ఏమంటావు' అంటూ ప్రశ్నించాడు జగన్నాథం.

'నాదేం ఉందండి, మీ అమ్మాయి అభిప్రాయాన్ని తెలుసుకోండి' అని అన్న వసంత్ మాటలకు పొంగిపోయాడు జగన్నాథం.

'అమ్మాయి, పిన్ని కండిషన్‌తోనే ఉంచింది' అని అనుకొని. అంతలో అటువస్తున్న రాగిన్నిచూసి 'రాగిని, ఇటు రామ్మ, ఇవ్వాళ నేను, వసంత్ సినిమాకు ప్రోగ్రాం వేసుకున్నాము ఏమంటావు' అని అన్నాడు.

'ఎందుకు నాన్న. ఇక్కడికి అక్కడికి చాలదూరం.'

'మన కారుంది కదమ్మా. ఇంకేమిటని, కొంచెం తాపీగా ఉన్నట్టు అవుతుంది.'

'నాకు తలనొప్పిగా ఉంది నాన్న' అంటూ ప్రయాణంను ఆపాలి అనే ఉద్దేశ్యంతో ఆలోచిస్తూంది.

'లేదమ్మా! ఈనాడు తప్పకుండా వెళ్లాలి, త్రోవలో డాక్టరుతో వైద్యం చేయిస్తాను సరేనా.'

'ఎందుకు నాన్న, ఏం అవసరమొచ్చిందని.'

'తప్పకుండా వెళ్ళాలి, నా డైరీకి తిరుగులేదు. తయారు కండి, నాలుగుగంటలు అవుతుంది క్వీక్' అంటూ తాను తయారుకావడానికి వెళ్ళాడు జగన్నాథం.

ఇక తప్పదన్నట్లు వసంత్, రాగినిలు తయారు అయి సినిమాకు బయలుదేరారు.

జగన్నాధం సినిమా ఇంటరెస్టుగా చూస్తున్నాడు. రాగిని చూస్తుంది. కాని కొంత కొంత కుమార్‌నుగురించి ఆలోచిస్తూ కలత చెందుతుంది.

వసంత్ చూపులు స్క్రీన్‌పై ఉన్నాయి. కాని అతని మనసంతా పల్లవిపైననే; తాను, పల్లవి మొట్టమొదటిసారి సినిమాకు వెళ్ళినపుడు ఆ సంఘటనలు తాను వస్తున్నపుడు పల్లవి అన్నమాటలు తలుస్తుంటే అతని ఒళ్ళు పులకరిస్తుంది.

అంతలో బెల్ మ్రోగడంతో ఊహాలోకంలోనుండి ఇహలోకానికి వచ్చాడు వసంత్.

విశ్రాంతిసమయములో జగన్నాధం ఫాంటా తెప్పించి త్రాగుతూ మధ్యలో 'వసంత్ ఎలా ఉంది సినిమా' అంటూ ప్రశ్నించాడు.

'బాగానే ఉంది' ముక్తసరిగా జవాబిచ్చాడు వసంత్.

'నాకు తెలుసునోయ్, నీకు సినిమా అర్థం అవుతున్నది, లేనిది. నీ చూపులన్ని స్క్రీన్‌పైననే, కాని మనస్సంతా రాగినిపై ఉంది అవునా?'

'నేను వయసులోనున్నపుడు — రాగిని తల్లి, నేను మాయాబజార్‌కు వెళ్ళాము. నా మనస్సంతా నా ప్రక్కన కూర్చున్న మీ అత్తయ్యపైననే ఉంది. సినిమా అర్థం కాలేదు....అటు నేను ఒంటరిగావెళితే మనస్సంతా ఇంటిమీదనే, మీ అత్తయ్యమీదనే ఉండేది. దాన్ని తీసుకెళ్తే ఈ బాధ, అందుకొరకు ఆమధ్యలో సినిమాలు చూడటమే మానివేసాను. కావలిస్తే నా డైరీ చూడు' అని నవ్వాడు జగన్నాధం.

అతనితో వసంత్, రాగినికూడా నవ్వారు.

వసంత్ నవ్వుతూ తన ముఖాన్ని కొంచెం వెనక్కి తిప్పి వాసవినిచూసి చూపులు మరల్చుకోబోయాడు.

అంతలోనే వాసవిచూసి 'ఓ వసంత్ బాగున్నారా?' అని అడగడంతో అందరూ ఇటువైపు చూసారు.

వసంత్ నవ్వుతూ 'బాగానే ఉన్నాను, వాసవి, మీరంతా క్షేమమేనా అని అన్నాడు.

'ఆ, మీదయవలన ఇలాగున్నాము. ఈమె మీ శ్రీమతా. అని ప్రశ్నించింది వాసవి.

జగన్నాధం అందుకొని, 'అవును అమ్మాయి. ఆమె వసంత్ శ్రీమతి. కాని ఇపుడు కాదు, త్వరలో కాబోతుంది' మా అల్లుడు రాజశేఖరు ఎస్టేట్‌లో మేనేజరు. అందుకు కట్నంకూడా బాగానే ఇచ్చుకుంటే దాదాపు 3 లక్షలు అవును. నీ పేరేంటి అమ్మాయి.'

'నాపేరు వాసవి అండీ.'

'మీ నాన్న పేరు.'

'రామగోపాల్. సరే కాని. మీ రెవరు.'

'నా డైరీప్రకారం నేను వసంత్‌కు స్వయాన మేనమామను. త్వరలో నిజమైన మామను కాబోతున్నాను. నాపేరు జగన్నాధం.' అంటూ గర్వంగా చెప్పాడు జగన్నాధం.





మీ....

నమ్మికకు పాత్రమైన
బనియన్ల రకాలు

* అనిల్ ఫైన్ * అనిల్ కూల్ టెక్స్
* అరినో (కలర్) * బ్రీఫ్స్ & ట్రంక్స్

——— తయారించువారు: ———

Phone: 22411

ANIL HOSIERY
"SIDCO" Industrial Estate:
TIRUPUR - 638 602.

'సంతోషం. మాకు పప్పన్నం త్వరలో పెట్టబోతున్నారు అన్నమాట.'

'అన్నమాటేమిటి, అన్నమాటే' అని అన్నాడు జగన్నాధం.

వారి సంభాషణతో బోరెత్తి రాగిని బయటకు వెల్తామని ఇటుతిరిగి జరిగింది, అపుడే వసంత్ లేవబోయాడు. కాని, బయటకు కదులుదామని అనుకున్న రాగిని కళ్ళు తిరగడంతో క్రిందకు పడిపోయింది. అపుడే వసంత్ గట్టిగా అందుకున్నాడు. ఆసమయంలోనే మెరుపు మెరిసింది. దానిని వారంత పట్టించుకోలేదు. ఆమెను కూర్చోబెట్టి సోడాకొరకు వెలుపలికి వెళ్ళాడు వసంత్.

ఆ మెరుపును జగన్నాధం చూసి, 'అమ్మా! మా అబ్బాయిని, అమ్మాయిని ఫొటో తీసావా ఫరవాలేదు' అంటూ వాసవితో అన్నాడు.

'అవునండి.... మంచి జంటకదండీ. మా ఫ్రెండ్స్‌కు చూపిస్తామని తీశాను' తన బెదురును కప్పిపుచ్చుతూ, నవ్వుతూ అన్నది వాసవి.

'అయితే ఆ కెమెరా ఎపుడూ నీదగ్గరే ఉంటుందా' అని ప్రశ్నించాడు జగన్నాధం.

అబ్బే ఇవ్వాళ మా ఫ్రెండ్స్ మందరంకలిసి పిక్నిక్‌కు వెళ్ళాం. కాని నాకు బోరు మధ్యలో అనిపించింది. ఈ పక్సర్‌కు వచ్చాను. పిక్నిక్ వెళ్ళి. అక్కడి కొన్ని సీనరీస్ ఫోటో తీయొచ్చని కెమెరా తీసుకెళ్లాను అంతే' అంటూ చెప్పింది.

(చెప్పండి చూద్దాం — జవాబులు)

1. ది పాపీ
2. చంద్రుడే కనిపించడు
3. అబ్రహాం లింకన్
4. నీరు
5. మహమ్మద్ బిన్ తుగ్లక్
6. రవీంద్రనాథ్ ఠాకూర్
7. చీమలు
8. నాగశేషుడు
9. నందివాహనం
10. కుక్క
11. దుర్గ
12. మూడు
13. కాశ్మీర్
14. బ్యూనస్ ఎయిర్స్
15. ఇందిరాగాంధి
16. ఫ్లారెన్స్ నైటింగేలు
17. చంద్రశేఖర్
18. ఒకసారి
19. ఇండియాలో
20. పన్నులు పెంచడం
21. అద్వయితం
22. థామస్ అల్వా ఎడిసన్
23. కోన ప్రభాకరరావు


★

"ఉక్కు సంకెళ్ళు"

చిత్రంలో

సత్యారాజ్, స్మిత

★



అంతలో పిక్చర్ మొదలు అవడంతో ఎవరిసీటులో వారు కూర్చొన్నారు. వసంత్ మధ్యలో 'వాసవి వెల్దామా' అని అన్నాడు. కాని ఆమె 'నాన్నగారికి చాల ఇష్టంగా ఉంది. పూర్తిసినిమా చూసి వెళ్దాం' అని అన్నధి. అంత టితో అందరూ సినిమా చూడటంలో లీనమైనారు. కాని, వాసవిలో ఉన్న త్రాచుపాము పడగవిప్పి నాట్యం చేస్తుంది. హృదయమంతా భగ్గుమంది. నన్ను తృణీకరించిన ఈ వసంత్ సుఖంగా ఉన్నాడు. అంతేకాక ఆ ఫొటోలో ఉన్న దానిని మోసంచేసాడు కావచ్చు. లేకుంటే ఆమె ఎవరు? మరి ఈమెను పెళ్ళి చేసుకోబోయి ఆ ఫోటోలో అమ్మాయిని ఎందుకు ప్రేమించాడు. ఏది తెలియనిది దేనికి నిర్ధారావద్దు. ఏది ఏమైన పగ తీర్చుకోవాలి అని ఆలోచనలతో మరీ వేడెక్కుటవల్ల సినిమా అర్థం కాకపోవడంతో లేచి వెళ్ళింది.

సినిమా అయిపోవడంతో వెలుపలికివస్తూ, 'మామయ్యా వాసవితో మూడులక్షల కట్నం అని ఎందుకు చెప్పావు' అంటూ ప్రశ్నించాడు వసంత్.

'నీకు రాజకీయం తెలియదోయ్. నేను అలా గొప్పగా చెపితే తన డైరీప్రకారం ఆమెదృష్టిలో నేను, నీవు గొప్పవాళ్ళ మౌతామా? మన డిగ్నిటి పెరుగుతుంది. మళ్ళీ అందులో నీవు మేనేజరువు ఆయె. కావున మన డిగ్నిటిస్‌కు సరియైనవిధంగా చెప్పవలెకదా! అందుకు.'

వసంత్‌కు ఇది నచ్చకపోయినా అసహనంగా చూస్తు నడిచాడు భారమైన హృదయంతో.

*    *    *

'గుడ్‌మార్నింగ్ సార్' అంటూ లోనికి ప్రవేశించాడు వసంత్.

'మార్నింగ్' అంటూ రాజశేఖరు పైకి తలెత్తి వసంతునుచూపి___.

'బాయ్ వసంత్! అని పిల్చి సీటు చూదించాడు.' ఆ వసంత్ అంతా సవ్యంగా ఉన్నాయా?

'ఎస్. ఎవరితింగ్ ఇజ్ ఆల్‌రైట్‌సార్.'

'సరే రాఘవ్ ఇలారా- ఇదుగో వీరే క్రొత్తగా మన ఎస్టేట్‌కు మేనేజర్. వీరికి ఎస్టేట్ అంతా చూపించు.

'ఓకే సార్.'

'వసంత్ రేపు బొంబాయినుండి దశరథరావు వస్తున్నారు. అతనికి వొళ్లు బాగులేదట. మంచి వాతావరణం, గాలికొరకు మన ఎస్టేట్‌లోనే ఉంటారట. రేపు రాంగోపాల్ ఇంటివద్ద ఉండి మరునాడు ఇక్కడ కొస్తారు' అని చెప్పి రాఘవ్ వైపుచూసి, 'రాఘవ్ మన ఎస్టేట్‌నోని గెస్ట్ హావుస్‌ను శుభ్రం చేయించు, అందులోనే రావు ఉంటాడు.

''ఓ. కె. వసంత్! రామ్ రమ్మన్నాడు నేను వెళ్ళాలి'' అంటూ లేచి వెళ్ళిపోయాడు.

(సశేషం)

